# కర్నూలు I నంద్యాల వార్త

7 ఆగస్టు 2022 ఆదివారం పేజీలు 4


## శ్రీశైలం రిజర్వాయర్
# 1 క్రస్ట్‌గేట్ల ద్వారా నీటి విడుదల

**శ్రీశైలంప్రాజెక్టు,ఆగస్టు 6,ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వాయర్ క్రస్ట్‌గేట్లు నాలుగింటిని మూసివేసి కేవలం 1 క్రస్ట్‌గేట్‌ను మాత్రమే నీటి విడుదల చేయండ జరుగుతుంది. 1 క్రస్ట్‌గేట్లను ఒకోక్కటి 10 అడుగుల ఎత్తుమేరకు తేరచి స్పిల్‌వే గుండా 2.7937 క్యూసెక్కుల నీరు దిగువ సాగర్‌కు విడుదల చేయడం జరుగుతుంది.ఎగువ దూరాల నుండి గేట్ల ద్వారా 32.324 కూసెక్కుల నీటి విడుదల చేస్తుండగా విద్యుత్ ఉత్పత్తి ద్వారా 41.191 క్యూసెక్‌ల నీరు, సుంకేసుల నుండి 62.040 కూసెక్కుల నీరు మొత్తం 1,35,555 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వచ్చి చేరుతుంది శనివారం సాయం త్రం ఆరు గంటల సమయానికి శ్రీశైలం జలాయం నీటి మట్టం 884.70 అడుగులు ఉండగా నీటి నిల్వ సామర్థ్యం 213.8824 టీయంసీలుగా నమోదు అయింది. కాగా శ్రీశైలం కుడిగట్టు విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తుత్పత్తి చేస్తూ 31693 క్యూసెక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఎడమగట్టు జల విద్యుత్తు కేంద్రంలో విద్యుత్తత్పి 31784 కూ.. నీటిని విడుదల చేస్తున్నారు.



## ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డీబార్

**నంద్యాల విద్య, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఉమ్మడి కర్నూలు జిల్లాల్లో శనివారం నాడు 84 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ మొదటి,రెండు సంవత్సరాల పరీక్షలు లెక్కలు, జంతుశాస్త్రం, చరిత్ర నిర్వహించారు. రెండవ సంవత్సరం విద్యార్థులు ఇద్దరు మాల్‌ప్రాక్టిస్‌కు పాల్పడుతూ అధికారులకు చిక్కారని ఆర్‌ఐఓ గురువయ్యశెట్టి, డివిఇఓ పగిడి వెంకటరామన్ తెలపారు. అందులో కర్నూలు ప్రభుత్వ బి క్యాంపులోని ఒకేషనల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 10051 సెంటర్‌లో ఒక విద్యార్థి, ప్రభుత్వ జూనియర్ కళాశాల చిప్పగిరి 10420 సెంటర్లలో మరో విద్యార్థి మాస్‌కాపీయింగ్‌కు పాల్పడడంతో అధికారులు చర్యలు తీసుకున్నారు. గత నాలుగురోజులుగా జరుగుతున్న పరీక్షల్లో కర్నూలులోని బి క్యాంపులో ఉన్న ఒకేషనల్ మాల్ ప్రాక్టిస్ కింద నలుగురు విద్యార్థులు ఇప్పటికే బుక్‌కావడంతో కొంత అందోళన వ్యక్తం అవుతుంది. ఇంటర్ మొదటి, రెండు సంవత్సరాల పరీక్షల్లో 919 మంది పరీక్షలకు గైర్హాజరుకావడం జరిగింది. నంద్యాల జిల్లాలో పరీక్షలకు 95.3 శాతం మంది హాజరయ్యారని డివిఇఓ పివి రామన్ తెలిపారు. మొత్తానికి జిల్లా అంతటా ప్రశాంతంగా పరీక్షలు జరిగాయని వారు తెలిపారు.

## ఎలుగుబంటి దాడి

– వ్యక్తికి తీవ్రగాయాలు – అందోళనలో గ్రామ ప్రజలు

**నంద్యాల, ఆగష్టు 6, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ మండలం అహోబిలం సమీపంలోని నల్లమల అడవిలో తేనే కోసం వెళ్లిన మోకుల శ్రీను అనే వ్యకిపై ఎలుగుబంటి దాడిచేసింది. హరినగరం గ్రామానికి చెందిన కొందరు తేనే సేకరించేందుకు అడవిలోకి వెళ్లారు. పొదల్లో ఉన్న ఎలుగుబంటి ఒక్కసారిగా ఆ వ్యక్తులపై దాడిచేసింది. శ్రీను మొఖంపై రక్కి తీవ్రంగా గాయపరిచింది. నిన్నరోజు అదే గ్రామానికి చెందిన వ్యక్తులపై హనాల్ దాడిచేశాయి. ఈసంఘటన మర్చిపోకముందే ఈరోజు మళ్లి ఎలుగుబంటి దాడిచేయడంతో ఆ గ్రామ ప్రజలు భయాందోళనలు చెందుతున్నారు. గాయపడిన వ్యక్తిని ఆళ్లగడ్డ ఆసుపత్రికి తరలించారు. డాక్టర్లు మెరుగైన వైద్యచికిత్సను అందిస్తున్నారు. అటవీశాఖ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కుర్చీ కోసం ముగ్గురు వైద్యులు..
# నువ్వా..నేనా..?

ఎమ్మిగనూరు ,ఆగష్టు 6 ప్రభాతవార్త:




- అయోమయంలో ప్రభుత్వ వైద్యులు
- కుర్చీ కోసం ముగ్గురు వైద్యులు కుస్తీ
- జిల్లా అధికారులు ఇటువైపు చూడండి

2లో

ఇలా తలలు వంచుకోవడానికి కాదు మీరు డాక్టర్లు అయింది..ఒక హిందువు ఈశ్వరుడికి మొక్కుతాడు..ఒక ముస్లీం అల్లా కోసం నమాజ్ చేస్తాడు..క్రిష్టియన్..ఏసుప్రభునే ఆరాధిస్తాడు..ఇలా అన్ని మతాల వాళ్లు కలసి చేతులు ఎత్తి మొక్కేది కేవలం ఒక డాక్టర్ కు మాత్రమే..కాని మీరు ప్రజల జీవితాలతో ఆడుకుంటున్నారని, ఇది మీ డాక్టర్ వృత్తికే సిగ్గు చేటు అని మెగాస్టార్ చిరంజీవి డాక్టర్లకు చుక్కలు చూపించిన సన్నివేశం ఠాగూర్ సినిమా లో పలువురి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. అసలు ఇప్పుడు ఇది ఎందుకు చెబుతున్నారని పాఠకులు ఆలోచిస్తున్నారా..? అవును రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడానికి కంకణం కట్టుకుంది. ఇందుకోసం మందులు, వసతుల కల్పనకు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. జిల్లా సమావేశాల్లో వైద్యులను అధికారులు హెచ్చరిస్తూ పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హెచ్చరిస్తుంది. ప్రభుత్వ వైద్యశాలలో వైద్య సిబ్బంది అవినీతికి పాల్పడవద్దని అలా పాల్పడినట్లు తెలిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు జిల్లా అధికారులు. అయితే మన ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో మాత్రం రోగాలకు వైద్యసేవలు మరచి కేవలం సూపరిడెంట్ కుర్చీ కోసం ముగ్గురు వైద్యులు కుస్తీ పడుతున్న తీరు పై ప్రభుత్వ వైద్యులు ప్రభుత్వ వైద్యశాలకు ఏవరు బాస్ అర్థం కాక అయోమయంలో ఉన్న తీరుపై వార్త కథనం..

## అంగన్‌వాడి సెంటరా "అమ్మ బాబోయ్"

నీరుచేరిన అంగన్‌వాడి సెంటర్



**ఆదోని రూరల్,ఆగస్టు 6,ప్రభాతవార్త :** అంగన్‌వాడి సెంటర్ అభం శుభం తెలియని పిల్లలకు ఒక ఆటవిడుపులాంటిది. అహ్లాదకరమైన వాతావరణంలో అల్లరి అల్లరిగా గడిపే ఒక సెంటర్. కానీ ఆ సెంటర్‌కి వెళ్లాలంటే పిల్లలు భయపడు తున్నారు. కారణం సెంటర్ చుట్టూ వర్షపునీరు చేరి ఈగలు,దోమలతో పాటు పాములు సంచరించడంతో పిల్లలు వారి తల్లిదండ్రులు కూడ జడుసుకుంటున్నారు. సెంటర్‌లో విద్యాబుద్దులు దేవుడెరుగు ఏదైన అపాయం జరిగితే ఎవరిదీ భాధ్యత అనే ఆందోళన నెలకొంది. మండల పరిధిలోని గణేకల్ గ్రామంలోని అంగన్‌వాడి సెంటర్-1లో దుస్థితి ఇది. అక్కడికి వెళ్లాలంటే పిల్లలు అమ్మబాబోయ్ అంటున్న పరిస్థితి. సెంటర్ పక్కన ముళ్లపొదలు,చెట్లు,చెత్తాచెదారం దానికి తోడు వర్షం వస్తే అంగన్‌వాడి సెంటర్‌లోకి నీరురావడం దానికి తోడు సెంటర్‌లో పాములు,తేళ్లు తదితర విష పురుగులు ప్రవేశిస్తున్నాయని వీటి ద్వార పిల్లలకు ఏదైన జరగరానిది జరిగితే ఎవరు భాధ్యత అంటూ పేరెంట్స్ ప్రశ్నిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల నడుమ సెంటర్ ఉండడంతో ఇబ్బందులు పడాల్సి వస్తుందని పిల్లలను తల్లిదండ్రులు అంగన్‌వాడి సెంటర్లకు పంపేందుకు నిరాకరిస్తున్నారు. అందువల్ల అంగన్‌వాడి సెంటర్‌లోకి వర్షపునీరు చేరకుండ చుట్టూ పరిసరాలు క్లీన్‌గా ఉంచాల్సిన భాధ్యత ఉన్నతాధి కారులపై ఉందన్నారు. అలాగే మెరుగైన వసతులు కల్పించి పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండ చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఎంతైనా ఉందని గ్రామస్తులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

## నేడు రేపు రాయలసీమ ఉత్తర కోస్తాకు భారీ వర్షసూచన

**నంద్యాల విద్య, ఆగష్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఏకదాటిగా గత నాలుగు రోజుల నుంచి వర్షాలు కురుస్తునే ఉన్నాయి.పంట పొలాలు సైతం మునిగిపోతున్నాయి. నదులు ఉప్పొంగిపోతున్నాయి. కుందూనది సైతం ఉగ్రరూపంగా ప్రవహిస్తుంది. లోతట్టు ప్రాంతలన్ని జలమయం అయ్యాయి. వాతావరణశాఖ తెలిపిన వివరాల మేరకు దక్షిణకోస్తాను అనుకొని బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల అవర్తనం శనివారం నాటికి ఉత్తర కోస్తా దానికి అనుకొని పశ్చిమ మధ్య బంగాళఖాతంలో కొనసాగుతుంది. దీంతో రాష్ట్రంలోని నైరుతి రుతుపవనాలు చురుగ్గా మారాయి. దీని ప్రభావంతో రాయలసీమలో అనేక చోట్ల వర్షాలు, అక్కడక్కడ భారీ వర్షాలు కురిశాయి. బంగాళఖాతంలో కొనసాగుతున్న అవర్తన ప్రభావంతో అల్పపీడనంగా మారనుందని తెలిపారు. దీని ప్రభావంతో ఈనెల 9వ తేది వరకు ఉత్తరకోస్తాలో బారీవర్షాలు కురుస్తాయి. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తున్నాయి. బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల అవర్తనం ఆంధ్రప్రదేశ్ తీరం మీదుగా కొనసాగుతుంది. ఇది సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తువరకు విస్తరించి ఉందని తెలిపారు. వాయువ్య బంగాళఖాతం దాని పరిసర ప్రాంతాల్లో ఆదివారం ఉదయం అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణశాఖ అంచనా వేస్తుంది. ఈఅల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో వర్షాలు మరింత జోరు అందుకునే అవకాశం ఉందని తెలిపారు. నైరుతి సీజన్ పూర్తి అయ్యేసరిగా రాష్ట్రవ్యాప్తంగా 72.5 సె.మి. సగటు వర్షపాతం నమోదుకావాల్సి ఉంది. ఇప్పటికే అంతకుమించి నమోదు అయినట్లు తెలిపారు.

## స్వాతంత్ర్యం కోసం త్యాగధనుల సేవలను గుర్తించుకుందాం : జిల్లా కలెక్టర్

**నంద్యాల, ఆగష్టు 6, ప్రభాతవార్త:** స్వాతంత్ర్యం కోసం ఎందరో ప్రాణత్యాగాలు చేశారని వారి సేవలను ఈనాటి యువత గుర్తించుకొని వారి అడుగుజాడల్లో నడిచి ప్రాంతానికి రాష్ట్రానికి దేశానికి మంచిపేరు తేవాలని యువతను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ డా.మనజీర్ జిలాని సామూన్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ కార్యాలయంలో సెంటనరీ హాల్‌లో అజాదికా అమృత్ మహోత్సవ్ హార్ గర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర్య సమరయోధుల దర్శనీయ స్థలాలు పోటో ప్రదర్శనను సమాచార పౌర సంబంధాల శాఖ, పర్యాటకశాఖ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛాయచిత్ర ప్రదర్శనను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి జయరావు, డిఆర్వో పుల్లయ్యలు ప్రదర్శనలో ఉన్న వాటి వివరాలు కలెక్టర్‌కు వివరించారు. ఛాయచిత్ర ప్రదర్శనలో దేశం కోసం పోరాటం చేసి అసువులు బాసిన త్యాగధనుల ఫోటోలను తిలకించారు. నంద్యాల జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమయోదుడు బీరవోలు గ్రామానికి చెందిన యాళ్లారు స్వామిరెడ్డి, సంజామల ప్రాంతనానికిచెందిన పెండెకంటి వెంకటసుబ్బయ్య, నంద్యాలకు చెందిన ఖాదరబాదర నరసింహారావు, కోవెలకుంట్లకు చెందిన ఉయ్యలవాడ నరసింహారెడ్డి, వడ్డె ఓబన్నలు, వెలుగోడు ప్రాంతానికి చెందిన గుర్రం వెంకటరెడ్డి, గామాగో గాంధీల చిత్రపటాలను కలెక్టర్ ప్రత్యేకంగా తిలకించారు. 75 వసంతాలు పూర్తిచేసుకున్న సందర్భంగా పట్టణంలోని ప్రతిఇంటిపై జాతీయజెండా ఎగురవేయాలని ఇందుకు సంబంధించిన జెండాలను, కర్రలను ప్రతిఇంటికి పంపిణి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. పట్టణాల్లోని ముఖ్యకూడళ్లో హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. ఈనెల 15 వరకు ప్రతిరోజు జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య సమరయోధుల చరిత్ర, దేశభక్తి తదితర అంశాలపై ర్యాలీలు, ఊరేగింపులు,నిఇర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతివి ద్యార్థినితో స్వయంగా జాతీయజెండాతో సెల్పీదిగి విద్యార్థులతో ముచ్చటించారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



పోటో ప్రదర్శనను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్

## ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తా ; ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి



2లో

ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**కౌతాళం, ఆగస్టు06, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్కాగా అర్హులకే అందేలా చర్యలు తీసుకుంటామని ఆదోని ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా మండలంలోని తోవి గ్రామంలో సందర్శించారు. గృహాలను సందర్శించివారి యొక్క సమస్యలను తెలుసుకుని నవరత్నాలు ప్రజలకు అందుతున్నాయా లేదా మీ యొక్క సమస్యలు ఏ మిటి ఇక్కడ మంచినీరు, వీధి దీపా లు, డ్రెయినేజీ, సమస్యలు ప్రతి గడ పకు తిరుగుతూ అడగడం జరిగింది. ప్రతి ఇంటికి మూడు లక్షల వరకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ప్రజలు సంతోషంతో స్వాగతం పలికారు. ప్రజల యొక్క ఆనందం చూస్తూ ఉంటే నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకాలు జగనన్న అమ్మఒడి, జగనన్న చేదోడు, జగనన్న తోడు, జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ వాహనమిత్ర, వైఎస్సార్ ఆసరా, పట్టాలు ఇంటి వాళ్లకు అందుతున్నాయా ఇంకా

## ఆన్‌లైన్‌లోన్ యాప్‌ల మోసాలు
### - ఎస్పీ సిద్దార్థ్ కౌశల్

అమాయక ప్రజలే లక్ష్యంగా చేసుకుని మోసాలు
రుణ యాప్‌ల వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యలు



**కర్నూలు, ఆగస్టు 06, ప్రభాతవార్త :** ప్రజలు ఆన్ లైన్ రుణ యాప్ లలో లోను తీసుకున్న తర్వాత అధిక వడ్డీ , కనిపించని చార్జీల పేరిట ఆన్ లైన్ రుణాల యాప్ నిర్వహకులు రుణ గ్రహీతల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూళ్ళకు పాల్పడుతూ, వేధింపులకు గురి చేస్తున్నారనే విషయాన్ని తెలుసుకొని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఆన్ లైన్ రుణాలు తీసుకోవడానికి లోన్ యాప్ లోకి ప్రవేశించగానే అగ్రిమెంట్ ద్వారా పూర్తి సమాచారాన్ని సేకరిస్తారు. రుణం తీసుకునే వారికే లైవ్ వీడియో కాల్ చేసి వారి ఫోటోలు, ఫేస్ (ముఖం) రికార్డు చేసి పూర్తి వివరాలను సేకరిస్తారు. ఎవరైతే రుణం తీసుకుంటున్నారో వారికి ఓటిపి పంపించి ఒక లింక్ ను క్లిక్ చేయమని చెబుతారు. ఆ లింకును క్లిక్ చేయగానే మీ మొబైల్ నందలి సమాచారం ఆ లోన్ ఇచ్చే వారి సర్వర్ నందు స్టోర్ అవుతుంది. తీసుకున్న రుణం(లోన్) మొత్తాన్ని చెల్లించ వలసిన సమయం పూర్తవ్వకము ందే తిరిగి చెల్లించ వలసినదిగా చెబుతారు. లేని పక్షంలో వారిని అసభ్య పదజాలంతో తిట్టడం చేస్తారు. చెల్లించాల్సిన గడువును పెంచుకున్నట్లయితే వడ్డీ రేట్లు అధికంగా చేయడం, ఆ మొత్తాన్ని చెల్లించలేని పక్షం లో మీ ఫోన్ నందు గల ఇనీనిబిజీఇబిబ కు మిమ్మల్ని దూషిస్తూ మెసెజ్ లను పంపుతారు. ఇచ్చిన రుణం కంటే అధిక డబ్బులు డిమాండ్ చేస్తారు. పరువు ప్రతిష్టలకు భంగం కలిగిస్తామని, బ్లాక్ మెయిల్ చేస్తారు. కొందరు భయపడి డబ్బులు కట్టేస్తారు. అధిక డబ్బులు చెల్లించని వారి ఫోటోలను మార్ఫింగ్ చేసి ఫలానా కేసుల లో నిందితులుగా ఉన్నారని వైరల్ చేస్తామని చెప్పడం, , తెలిసిన బంధువులకు మార్ఫింగ్ చేసిన నగ్నచిత్రాలను షేర్ చేస్తామని, సోషల్ మీడియాలో ఉంచుతామని బెదిరింపులకు గురి చేస్తారు. ఆన్ లైన్ రుణాలు తీసుకున్న కొందరు వారి వేధింపులు తట్టుకోలేక రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో ఈ మధ్యనే ఒక మహిళ ఆత్మహత్య చేసుకున్న సంఘటన జరిగింది. ఇలాంటి చట్టబద్ధత ఇటువంటి ఆన్ లైన్ రుణ యాప్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.

# ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తా ; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి





ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలపై తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**ఆదోనిలీగల్, ఆగస్టు06, ప్రభాతవార్త ;** ప్రజా సంక్షేమం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు పక్కాగా అర్హులకే అందేలా చర్యలు తీసుకుంటామని ఆదోని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం 6వ రోజు 'గడపగడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా 18వ వార్డు ఇంద్రానగర్‌లో ఉప్పరగేరి, నాయిబ్రాహ్మవీధి ఏరియాలో ప్రతి ఇంటిని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సందర్శించారు. మొత్తం 324 గృహాలను సందర్శించివారి యొక్క సమస్యలను తెలుసుకుని నవరత్నాలు ప్రజలకు అందుతున్నాయా లేదా మీ యొక్క సమస్యలు ఏమిటి ఇక్కడ మంచినీరు, వీధి దీపాలు, డ్రెయినేజీ, సమస్యలు ప్రతి గడపకు తిరుగుతూ అడగడం జరిగింది. ప్రతి ఇంటికి మూడు లక్షల వరకు లబ్ధి చేకూర్చడం జరిగిందన్నారు. ప్రజలు సంతోషంతో స్వాగతం పలికారు. ప్రజల యొక్క ఆనందం చూస్తూ ఉంటే నాకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎందుకంటే ప్రభుత్వం ఇచ్చిన ప్రతి సంక్షేమ పథకాలు జగనన్న అమ్మఒడి, జగనన్న చేదోడు, జగనన్న తోడు, జగనన్న వసతిదీవెన, విద్యాదీవెన, వైఎస్సార్ నేతన్న నేస్తం, వైఎస్సార్ పింఛన్ కానుక, వైఎస్సార్ వాహనమిత్ర, వైఎస్సార్ ఆసరా, పట్టాలు ఇంటి వాళ్లకు అందుతున్నాయా ఇంకా ఎవరికైనా సంక్షేమ పథకాలు అందలేదు అనుకుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి చైర్మన్ డా.మధుసూదన్, డైరెక్టర్ రేణుకమ్మ, కామాక్షితిమ్మప్ప, వార్డు కౌన్సిలర్ చలపతి, విశ్వనాథ , వైఎస్సార్సీపీ ఆదోని పట్టణ అధ్యక్షుడు దేవా, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ,, రెవెన్యూ ఆర్ఐ జయరామరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయ శాంత, వైస్ చైర్మన్ నరసింహులు, గౌస్, విద్యుత్‌శాఖ అధికారి నాగభూషణం, హౌసింగ్ బోర్డు అధికారి మూర్తి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు మురళీరెడ్డి, మధుసూదన్‌శర్మ, లక్ష్మిరెడ్డి, జమీల్, షఫీ, ఫ్రూట్ రఫిక్, వెంకటేష్, సంజీవ్, కుంకనూరు, వీరేష్, తాయన్న, నాగరాజు, నారాయణ, తిమ్మప్ప, జిలేకా, శ్రీలక్ష్మి, చిన్న ఈరన్న తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయాన్ని సొంతం చేసుకుందాం
### - మాజీ ఎమ్మెల్యే భూమా

**నంద్యాల విద్య, ఆగష్టు 6, ప్రభాతవార్త:** 2023 సంవత్సరం మార్చి నెలలో జరిగే పశ్చిమరాయలసీమ పట్టభద్రుల శాసన మండలి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి విజయానికి అందరం కలిసికట్టుగా కృషిచేసి విజయాన్ని సొంతం చేసుకుందామని మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం నంద్యాల నియోజకవర్గం పరిధిలోని అభ్యర్థులతో టిడిపి పార్టీ ఎమెమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, కడప పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి, మరియు సభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి కార్యాలయంలో ప్రత్యేక సమా వేశాన్ని ఏర్పాటుచేసుకున్నారు.



2లో

## పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేసిన కర్నూలు రేంజ్ డిఐజి

**కర్నూలు, ఆగష్టు 06, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని కర్నూలు ఒకటవ పోలీసు స్టేషన్‌ను కర్నూలు రేంజ్ డిఐజి ఎస్.సెంథిల్ కుమార్, జిల్లా ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్ కలిసి శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. నేరాలు జరగకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు. సిబ్బంది పని తీరును గురించి అడిగి తెలుసుకున్నారు. పోలీసులకు తగిన సూచనలు, సలహాలు చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం పరేడ్ నిర్వహించాలన్నారు. ప్రతివారం మహిళా పోలీసులతో కలిసి పాఠశాలల్లో, పబ్లిక్ ప్రదేశాలలో డ్రగ్స్, చైల్డ్ మ్యారేజెస్, దిశయాప్, మహిళలపై జరిగే నేరాలు , ఆన్ లైన్, సైబర్ మోసాలు తదితర విషయాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. పోలీసు అధికారులు ,మహిళ పోలీసులు బాగా పనిచేసి లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో కేసులు రాజీ, పరిష్కారం అయ్యే విధంగా చూడాలని సూచించారు. ట్రాఫిక్, స్టాప్ అండ్ వాష్, ఈ చలాన్‌ల పెండెన్సీని తగ్గించే విధంగా చూడాలన్నారు. కర్నూలు పట్టణ డిఎస్పీ కెవి మహేష్, కర్నూలు ఒకటవ పట్టణ పోలీసుస్టేషన్ సిఐ తిమ్మారెడ్డి, ఎస్సైలు ఉన్నారు.



## ప్రజలకు అందుబాటులో బ్యాంక్ సేవలు

**వెల్దుర్తి, ఆగస్టు6, ప్రభాతవార్త :** ప్రజలకు అందుబాటులో తమ బ్యాంక్ సేవలు అందిస్తుందని హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ మేనేజర్ నవీద్అహ్మద్ అన్నారు. వెల్దుర్తి పట్టణంలో శనివారం రుణమేళాను బ్యాంక్ కరస్పాండెంట్ రెడ్డిపోగు జమదగ్ని ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆ రుణమేళాను అయ్యప్పస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బొమ్మన సుదర్శన్‌రెడ్డి, బ్యాంక్ మేనేజర్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ మీ గ్రామంలోనే మీకు బిసి పాయింట్‌ను ఏర్పాటుచేశామన్నారు. మీకు బ్యాంక్ కరస్పాండెంట్ ద్వార బ్యాంకింగ్ సేవలు అన్ని అందిస్తున్నామన్నారు. సేవింగ్స్ ఖాతా, కరెంట్‌అకౌంట్, ట్రాక్టర్‌లోన్, అగ్రికల్చర్‌లోన్, బంగారంపై లోన్, టూవీలర్ లోన్, కారులోన్, డెబిట్ కార్డుపై సైతం లోన్ సౌకర్యం ఉంటుందన్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకింగ్ సేవలపై ప్రజలందరికి అవగాహన కల్పించేందుకే ఈ రుణమేళాను ఏర్పాటుచేశామన్నారు. సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణాలకే పరిమితమైన ప్రైవేట్ బ్యాంక్ సేవలను గ్రామాలకు అందించడం శుభపరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి హీరో షోరూం మేనేజర్ ముప్పా వెంకటేశ్వరరావు, సేల్స్ ఎగ్జిక్యూటివ్ జావిద్, న్యాయవాది షేక్షావలి, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి-ఎమ్మార్పీఎస్

**కొత్తపల్లె, ఆగస్టు6, ప్రభాతవార్త:** ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ నాయకులు నాగరాజు అన్నారు. శనివారం నాల్గవ రోజు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు మందల కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని ఎమ్మార్పీఎస్ నాయకులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణచేసి పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్‌ల సత్తా ఏమిటో చాటి చూపుతామని వారు పేర్కొన్నారు. అలాగే వచ్చే ఎన్నికల్లా ఎస్సీ వర్గీకరణ పై పార్లమెంట్ బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించేందుకు ప్రభుత్వాలు కృషి చేయాలని వారు కోరారు. అనంతరం తహసీల్దార్ చంద్రశేఖర్ నాయక్‌కు ఎమ్మార్పీఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసు, రాజు, రంజిత్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 15వరకు ఈకెవైసి పొడిగింపు

**దేవనకొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పిఎం కిసాన్ ఈకెవైసి ఈ నెల 15వ తేదీవరకు పొడిగించినట్లు వ్యవసాయాధికారి సురేష్‌బాబు తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఎవరైనా రైతులు ఈకెవైసి ఇంకా పెండింగ్‌లో ఉంటే ఈ నెల 15లోపు చేసుకోవాలన్నారు. పెండింగ్ లిస్ట్ మీ గ్రామాల్లోని ఆర్‌బికె కేంద్రాల్లో సంప్రదించాలన్నారు. అలాగే ఈక్రాప్ రిజిస్ట్రేషన్ కొరకు మీ గ్రామంలో ఉన్న వ్యవసాయ సహాయకులను కలవాలన్నారు. ఈ విషయాన్ని గ్రామస్తులు గమనించాలన్నారు.

# కుర్చీ కోసం ముగ్గురు వైద్యులు.. నువ్వా..నేనా ?

**మొదటి పేజీ తరువాయి :** నువ్వా..నేనా..? : ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో సూపరిడెంట్‌గా ఓ వృద్ధ వైద్యుడు భాద్యులు నిర్వహించేవారు. అయితే ఆ వైద్యుడి పనితీరుపై స్థానిక ఎమ్మెల్యే ఆసుపత్రి తనిఖీ నిమిత్తం వచ్చి నీకు సక్రమంగా గా భాద్యతలు నిర్వహించడం చేతకాదు ఇంటికి వెళ్లు అని సమావేశంలో ఆగ్రహం వ్యక్తం చేశాడు. దీంతో ఆ వృద్ధ వైద్యుడు తన భాద్యతలు వదిలేసి సెలవుల్లో వెళ్లడం జరిగింది. కొన్ని నెలలు మాత్రమే తన పదవి విరమణ ఉండటంతో ఈ వయస్సులో నాకెందుకు ఈ భాద్యతలు అనుకొని వదిలి వెళ్లినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఆ వృద్ధ వైద్యుడికి రెండు ప్రైవేట్ క్లీనిక్‌లు ఉండటంతో తన ప్రైవేట్ క్లీనిక్‌లకే ప్రాధ్యానత ఇస్తూ కాసులు సంపాదన వైపు మళ్లినట్లు సమాచారం. అయితే కొద్ది రోజుల అనంతరం జిల్లా అధికారులు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి పరిసర ప్రాంతాలను పరిశీలించి వైద్యశాల పెత్తనం కుర్చీ ఓ సీనియర్ వైద్యురాలుకి అప్పగించి వెళ్లిపోవడం జరిగింది. అయితే ఆ వైద్యురాలైన ప్రభుత్వ వైద్యశాలను మెరుగు పరుస్తుందనుకుంటే పొరబడినట్లే అంటున్నారు పట్టణ ప్రజలు. ప్రభుత్వ వైద్యశాలకు వచ్చిన కొద్ది రోజుల్లోనే ఆశా వర్కర్లను గుపెట్లో పెట్టుకొని ఎమ్మిగనూరు నడిబోడ్డున ఓ ప్రైవేట్ క్లీనిక్ ఏర్పాటు చేసుకున్నట్లు సమాచారం. అయితే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చే గర్భిణీలను తన ప్రైవేట్ క్లీనిక్‌లకు తరలించి అక్కడ స్కానింగ్, రక్తపరీక్షలు చేసి వారి నుంచి వేల రూపాయలు వసూలు చేసుకొని తిరిగి ప్రభుత్వ వైద్యశాలలో వైద్యసేవలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత కొన్ని నెలలు క్రితం ఓ అవివాహిత గర్భం దాల్చి ప్రభుత్వ వైద్యశాలకు వస్తే ఈ వైద్యురాలు మాత్రం తన ప్రైవేట్ క్లీనిక్ తీసుకెళ్లి అక్కడ స్కానింగ్ చేసి వారితో ఒప్పందం కుదుర్చుకొని ప్రభుత్వ వైద్యశాలలోనే ఆబార్షన్ చేసినట్లు సమాచారం. ఈ విషయం పత్రికల్లో రావడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ వైద్యురాలు చేసిన ఆబార్షన్ పై జిల్లా అధికారులు విచారణ చేయగా ఈ వైద్యురాలుకి నా బాగోతం ఎక్కడ బయటపడుతుందోనని చెమటలు పట్టినట్లు సమాచారం. దీంతో ఆ వైద్యురాలు ఈ భాద్యతలు నాకు వద్దని చెప్పి చేతులు దులుపుకున్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. చివరికి వైద్యశాల పెత్తనం కుర్చీ కోసం ఏవరూ ముందుకు రాకపోవడంతో ఓ యువ వైద్యుడికి భాద్యతలు జిల్లా అధికారులు అప్పగించి వెళ్లడం జరిగింది. దీంతో ఆ యువ వైద్యుడు ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందేలా కృషి చేస్తున్నట్లు సమాచారం. అయితే ఈ యువ వైద్యుడు చెప్పినట్లు సీనియర్ వైద్యులు పాటించకుండా తిరిగి వైద్యశాల పెత్తనం కుర్చీ కోసం జిల్లా అధికారులను కాకపడుతున్నట్లు సమాచారం. వైద్యశాల పెత్తనం కుర్చీ వదిలేసి వెళ్లిన వృద్ధ వైద్యుడు తిరిగి ప్రభుత్వ వైద్యశాలలో భాద్యతలు స్వీకరించడం జరిగింది. దీంతో ప్రభుత్వ వైద్యులు ఏవరు ఈ ప్రభుత్వ వైద్యశాలకు బాస్ ఏవరో తెలియక అయోమయంలో ఉన్నట్లు తెలుస్తుంది. ఏదైన సమస్యను విన్నవించేందుకు వెళ్లితే నేను ఈ ప్రభుత్వ వైద్యశాలకు బాస్ అంటే..కాదు నేను బాస్ అంటూ ఇలా ముగ్గురు వైద్యులు కుర్చీ కోసం పాకులాడుతున్న తీరు చూసి రోగులకు కూడ తికమకపడుతున్నట్లు సమాచారం. ప్రభుత్వ వైద్యశాల పెత్తనం కుర్చీ పై జిల్లా అధికారులు స్పష్టత ఇవ్వకపోవడంతో వైద్యుల మధ్య వైర్యం పెరిగే అవకాశం లేకపోలేదని ప్రజలు చర్చించు కుంటున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఎమ్మిగనూరు ప్రభుత్వ వైద్యశాలలో నెలకొన్న కుర్చీ సమస్యను పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలు కొరుతున్నారు.

## టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి విజయాన్ని సొంతం చేసుకుందాం

**మొదటి పేజీ తరువాయి :** ఈసందర్భంగా వారు మాట్లాడుతూ శాసన మండలిలో టిడిపి గెలిపించేందుకు ప్రతిఒక్క పట్టభద్రుడు ముందుకురా వాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల ఉదాసీనతగా వ్యవహ రిస్తుందని ప్రభుత్వ ఉద్యోగాలు లక్షల సంఖ్యల్లో ఖాలీలు న్నా పూర్తిచేయడానికి ముందుకురావడం లేదని నిరుద్యో గులకు ఉద్యోగ భృతిని ఇవ్వడం లేదని వారు ఆరోపించా రు. ప్రభుత్వంపై ఇప్పటికే వ్యతిరేకత తీవ్రస్థాయిలో ఉం దని నిరుద్యోగులు ప్రభుత్వం కన్నెర చేస్తున్నారని పేర్కొ న్నారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో యువకులందరు కలిసికట్టుగా టిడిపి పార్టీ అభ్యర్థికి ఓటువేసి గెలిపించాలని వా రు కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని టిడిపి పా ర్టీ అధికార సభ్యులు మంచాల విజయభాస్కర్‌రెడ్డి, ఎం కృష్ణాపురం బాలీశ్వర్‌రెడ్డి, శీలం భాస్కర్‌రెడ్డి, సమన్వయ కర్త కుందూరి శివరామిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తా

**; ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి**

**మొదటి పేజీ తరువాయి :** ఎవరికైనా సంక్షేమ పథకాలు అందలేదు అనుకుంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు. జగనన్న ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాని ప్రజలు కోరుకుంటున్నారని, వినడానికి చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కృష్ణ ఒరాజు, దేశాయికృష్ణ, ఆత్రేగౌడ, నదిచాగి రామన్నగౌడ, నాగరాజుగౌడ, మాబుసాబ్, ఎంపీపీ అమరేష్, పంచాయ తీ డీఈ, హౌసింగ్ డీఈ, తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంఈఓ, ఏకాంబరెడ్డి, నరసప్ప, సచివాలయ సిబ్బంది, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం

**దేవనకొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త :** తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం ఎంతో శ్రేష్టమని అంగన్‌వాడి సూపర్‌వైజర్ సుమిత్ర అన్నారు. శనివారం మండల కేంద్రమైన దేవనకొండలోని 1వ అంగన్‌వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని తెలియజేశారు. ఆరునెలల నుండి రెండు సంవత్సరాల పిల్లలకు తల్లిపాలు పోషకాహార పదా ర్థాలు తప్ప ఏ ఇతర ఆహార పదార్థాలు పెట్టరాదని తల్లులకు సూచించారు. తల్లిపాలు బిడ్డకు అమృతంలాంటిదని కావున ప్రతి తల్లి కూడ బిడ్డలకు తల్లిపాలు ఇవ్వాలన్నారు. అంగన్‌వాడి టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.

## ఈ నెల15లోపు ఈకెవైసి చేయించుకోవాలి

**ఆదోని రూరల్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఈకెవైసి పెండింగ్‌లో ఉన్న రైతులు ఈ నెల 15వ తేదీలోపు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పాపిరెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ పిఎం కిసాన్‌కు సంబంధించి ఈకెవైసి ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్లు తెలిపారు. కావున రైతులు తమ దగ్గరలోని కామన్ సర్వీస్ సెంటర్, మీసేవా నందు ఈకెవైసి చేసుకోవాలని ఆయన తెలియజేశారు.

## బాలుర గురుకుల పాఠశాలలో తాగునీటి సమస్య పరిష్కరించాలి

**పత్తికొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పుచ్చకాయలమాడలో ఉన్న బాలుర గురుకుల పాఠశాలలో గత కొన్నేళ్లుగా నెలకొన్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు హోసూరు మధు అన్నారు. శనివారం బాలుర గురుకుల పాఠశాల విజిట్‌కు వచ్చిన ఆర్డీఎస్ అధికారి ఒబేదుల్లాకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీరు లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. నూతన డైనింగ్ హాలు ఉన్నప్పటికీ తెరుచుకోలేని దయనీయ పరిస్థితి ఉందని, గోడలు శిథిలావస్థకు చేరుకున్నాయన్నారు. గురుకుల పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి, విద్యార్థులకు అహ్లాదకర వాతావరణ క్యాంపస్‌ను అందజేయాలని ఆయన కోరారు. ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి, గురుకుల పాఠశాల టీచర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోగొట్టుకుపోయింది

**దేవనకొండ, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పి కోటకొండ గ్రామానికి చెందిన మల్లేపల్లి రంగడు అనే రైతుకు చెందిన పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పోగొట్టుకుపోయిందని శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. మండలంలోని ఎస్ తిమ్మాపురం రెవెన్యూలో సర్వేనంబరు 16లో 4ఎకరాల5సెంట్లు గల పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు తీసుకుని గత ఐదురోజుల క్రితం బస్సులో కర్నూలుకు వెళ్లడం జరిగిందని బస్సు దిగిన తర్వాత రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు చూసుకోగ కనిపించలేదన్నారు. ఆ తర్వాత బస్సులో వెతికినా నాతోటి ప్రయాణికులను అడిగినా బస్టాండ్ ప్రాంగణంలో వెతికినప్పటికీ నా పొలం రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు దొరకలేదని తెలిపారు. నా పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పోగొట్టుకుపోయాయని స్థానిక పోలీస్‌స్టేషన్‌లో కూడ ఫిర్యాదు చేయడం జరిగిందని రైతు తెలిపారు. ఎవరికైనా నా పొలానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు దొరికితే సంబంధిత సెల్ 9392035211కు ఫోన్ చేసి ఇవ్వగలరని ఆయన కోరారు.

## దశమి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**:- ఆలయ ధర్మకర్త పార్వతి**

**ఆస్పరి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని తంగరడోన గ్రామంలో వెలుగొందుతున్న శ్రీ చింతలాముని, నల్లారెడ్డి స్వాముల వారి దశమి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ధర్మకర్త పార్వతి, మాజీ విఆర్ఓ సీతారామిరెడ్డిలు శనివారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 7,8,9తేదీల్లో జరుగు దశమి ఉత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామన్నారు. గ్రామస్తులు కూడ వచ్చిన భక్తులకు ఇబ్బంది కలుగకుండ చూడాలన్నారు. విచ్చేసిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## గ్రామాభివృద్ధి తమ లక్ష్యం : సర్పంచ్ రంగమ్మ

**హొళగుంద, ఆగస్టు 6, ప్రభాతవార్త :** గ్రామాభివృద్దే తమ లక్ష్యమని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ అన్నారు. శనివారం హొళగుందలో సర్పంచ్ చలవాది రంగమ్మ, కార్యదర్శి రాజశేఖర్‌ల ఆధ్వర్యంలో గ్రామంలోని రాజానగర్ కాలనీ నందు కాలనీవాసులు ఏర్పాటు చేసిన విద్యుత్ స్థంబాలకు మెయిన్ లైన్ మరియు వీధిదీపాలకు థర్డ్‌వైర్ లాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలనీలో విద్యుత్ స్థంబాలు ఉన్నా విద్యుత్ కనెక్షన్ లేకపోవడంతో వీధి దీపాలు వెలుగకపోవడంతో కాలనీవాసులు వెంటనే ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకురావడంతో వెంటనే స్పందించి దిడ్డికాలనీ, రాజనగర్ కాలనీల్లో మెయిన్ లైన్ మరియు వీధిదీపాలకు థర్డ్‌వైర్ లాగించి విద్యుత్ సమస్యను పరిష్కరించామన్నారు. ముఖ్యంగా ఏ కాలనీలో కూడ వీధిదీపాల సమస్యలు తలెత్తకుండ చర్యలు చేపడతామని తెలియజేశారు. అలాగే కాలనీలో వీధిదీపాల సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్ భర్త భాష, విద్యుత్, పంచాయతీ సిబ్బంది, కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం తప్పనిసరి

**చిప్పగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం చేయించుకునేలా ఓటర్లకు అవగాహన కల్పించాలని తహశీల్దార్ లక్ష్మినారాయణ బిఎల్‌ఓలకు సూచించారు. శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓ, సచివాలయ సిబ్బందితో తహశీల్దార్ లక్ష్మినారాయణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటు హక్కు కలిగిన ప్రతిపౌరుడు కూడ స్వచ్ఛంధంగా ఓటరుకార్డుకు ఆధార్ అనుసంధానం జరిగేలా చూడాలని బిఎల్‌ఓలకు సూచించారు. వివిధ పార్టీల నాయకులకు ముందుగా సమాచారం అందించి ఈ ప్రక్రియ విజయవంతం చేయాలన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతిఒక్కరు కూడ ఓటు హక్కు పొందేలా బిఎల్‌ఓలు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఈ పనిని పూర్తి చేసి ఓటరు జాబితాను రూపొందించేందుకు సహకరించాలని కోరారు. ఓటరు కార్డుకు ఆధార్ అనుసంధానం కొరకు గ్రామవాలంటరీలతో పాటు బిఎల్‌ఓలు స్వయంగా ఈ పనిని పూర్తి చేయాలన్నారు. అలా చేయకపోతే ఎన్నికల సమయంలో గ్రామ వాలంటరీలు ఉండరు కాబట్టి ఎన్నికల్లో ఇబ్బంది లేకుండ ఉండడం కోసం బిఎల్‌ఓలు దగ్గరుండి ఈ పని పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ మధుస్వామి, రెవెన్యూ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## హిందూపురం ఎంపి గోరంట మాధవ్‌పై అసత్య ఆరోపణలు, కుట్రలు నశించాలి

**:- మాదాసి-మాదారి కురువ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మోహన్‌ప్రసాద్**

**ఆలూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త :** హిందూపురం ఎంపి కురువ గోరంట్ల మాధవ్‌పై అసత్య ఆరోపణలు, కుట్రలు నశించాలని మాదాసి-మాదారి కురువ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మోహన్‌ప్రసాద్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు లింగమల్లప్ప, ఎల్లార్తి చిన్న దర్గప్పలు అన్నారు. శనివారం ఆలూరు పట్టణంలోని మాదాసి-మాదారి కురువ కార్యాలయంలో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్ ఎదుగుదలను చూసి ఓర్వలేక లేనిపోనివి సృష్టించి అసభ్యకరంగా కొంతమంది వ్యక్తులు ప్రవర్తించడం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే కొన్ని వార్త చానళ్లలో ప్రచారం చేయడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. అలాగే కనకశ్రీ యూత్ నాయకులు పెద్దహ్యాట మల్లయ్య, కురువ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చిప్పగిరి కారుమంచప్పలు మాట్లాడుతూ ఇలాంటి చర్యలకు పాల్పడిన వ్యక్తులు, చానళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఏదైన ఉంటే రాజకీయంగా ఎదుర్కోవాలి తప్ప ఇలాంటి చౌకబారు మార్ఫింగ్ వీడియోలను వారు తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని మండలాల పార్టీలకు అతీతంగా కురువ కులస్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదాసి కురువ సంఘం ఆలూరు మండల కన్వీనర్ కురువ శ్రీనివాసులు, నెరణికి మఠం మహేష్, ఎస్‌కె గిరిరాజు, లింగంపల్లి మౌనేష్, నీలకంఠరెడ్డి, పులిరాజు, ఆలూరు లింగమూర్తి, ఆలూరు నీలప్ప తదితరులు పాల్గొన్నారు.

## బిణిగేరిలో కూరగాయల వేలంపాట

**ఆస్పరి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బిణిగేరి గ్రామ టమోటా, కూరగాయల మార్కెట్ వేలం పాట రూ.3.62లక్షలకు డీలర్ సోమన్న పాటను పాడి దక్కించుకున్నాడు. శనివారం స్థానిక గ్రామపంచాయతీ ఆవరణంలో కూరగాయల మార్కెట్ వేలంపాటను సర్పంచ్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ వేలంపాటలో మొత్తం 10మంది వాటాదారులు పాల్గొన్నారు. ముఖాముఖీ నిర్వహించిన వేలంపాటలో డీలర్ సోమన్న రూ.3లక్షల62వేలకు పాటను పాడి దక్కించుకున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి లక్ష్మీ, ఈఓఆర్‌డి సూర్య, నరసింహారెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శులు వీరేష్, నాగమణి, డిఎల్‌పిఓ కార్యలయ జూనియర్ అసిస్టెంట్ ఇంద్రాణి, గ్రామపెద్దలు చిన్నారెడ్డి, భాస్కర్‌రెడ్డి, చైతన్యరెడ్డి, వెంకటేష్, భీమన్న, శంకరయ్య, శేషాద్రినాయుడు, నాగరాజు, ఈరన్న, శ్రీనివాసులు, రాముడు, మల్లీ, తలారి సూరి, సతీష్, ఆటో అంజి, సొంగ హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్లలోకి వర్షపు నీరు

**కోవెలకుంట్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త :** వర్షాకాల ం కావడముతో అనునిత్యము వర్షాలు కురువడముతో వీదులన్నీ జుర్రేరును తలపిస్తుండముతో వర్షము నీరు ఇళ్లలోకి చేరుతున్నాయి. కోవెలకుంట్ల పట్టణంలో గత మూడు రోజులుగా అనునిత్యము సాయంత్ర సమయాల్లో బారీ అతిబారీ వర్షాలు కురుస్తున్నాయి. గత రాత్రి కుండ పోతగా వర్షము కురువడముతో వీదులన్నీ జుర్రేరును తలపిస్తున్నాయి. దీనితో లోత్తు వీదుల్లోని వర్షము నీరు ఇళ్లలోకి చేరుతున్నాయి. అలాగే వీదులో వర్షపుఏ నీరు నిల్వ ఉండటముతో కంపుకొట్టుతుంది. ముఖ్యంగా గాందీనగరులోని సుంకులమ్మ వీదిలోకి మశీదు సమీపములోవర్షపు నీరు నిల్వ ఉండటముతో నీరంతా ఇళ్లలోకి ప్రవేసిస్తుంది. వీటిలో పందులు సైరవిహారము చేస్తుండటముతో కంపు కొట్టుతుంది. దీనికి బడి పిల్లలు ఇతరులు అ మురికి నీటిలోనే నడువడముతో మురికి నీటి దెబ్బకు వ్యాదులు ప్రభలుతున్నాయిని కాలనీ వాసులు అంటున్నారు. ఇప్పటికైనా ఈ వీదులోని దుస్థితి చూడాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మౌలిక సమస్యలు పరిష్కరించాలి

**ఆదోని, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఈ నెల 10న శ్రీ మారెమ్మ దేవి 29వ వార్షికోత్సవ మహోత్సవాన్ని పురస్కరించుకుని న్యూగాంధీ నగర్‌లో మౌలిక సమస్యలను పరిష్కరించాలని సిపిఐ జిల్లా సమితి సభ్యులు వీరేష్ అన్నారు. శనివారం సిపిఐ ఆధ్వర్యంలో 25వ వార్డు సచివాలయ ఇంచార్జ్ అడ్మిన్ రామచంద్రకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూ గాంధీనగర్‌లో మూడో రోడ్డులో ఉన్న మహిళా మరుగుదొడ్ల వద్ద ఉన్న డ్రైనేజీ మూసుకుపోవడంతో మరుగుదొడ్ల నీరు రోడ్లపైకి వచ్చి దుర్వాసన వెదజల్లుతోందని దీంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. అలాగే మారెమ్మ దేవి ముఖద్వారం వద్ద ఉన్న ప్రధాన కాలువ ప్రహరీ గోడ గత వారంలో కురిసిన భారీ వర్షాలకు కూలిపోయిందని, ప్రహరీ గోడకు మరమత్తులు చేసిప్రజలను ప్రమాదాలకు గురికాకుండ కాపాడాలన్నారు. అమ్మవారి జాతర రోజున చలువబిందెతో ఊరేగింపు ఉంటుందని, ఊరేగింపు వెళ్లే మార్గంలో చెత్తకుండీలు ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని అక్కడ కూడ శానిటేషన్ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి విజయ్, ఎస్ కుమారస్వామి, నాయకులు ఎస్ నాగరాజు, ఉసేని తదితరులు పాల్గొన్నారు.

## నూతన జాతీయ విద్యావిధానాన్ని రద్దు చేయాలి

**- ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్**

**కర్నూలుక్రైం, ఆగస్టు6, ప్రభాతవార్త:** కేంద్రంలోని మోదీ ప్రభుత్వం తెచ్చిన నూతన జాతీయ విద్యావిధానం 2020 విద్యారంగాన్ని కాషాయికరణ, కార్పొరేటీకరణ, కేంద్రీకరణ చేస్తుందని ఈ విద్యావిధానాన్ని రద్దు చేయాలని ఏపీ విద్యాపరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ డిమాండ్ చేశారు. కర్నూలులో జరుగుతున్న పీడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులలో భాగంగా మూడవ రోజు నూతన జాతీయ విద్యావిధానం 2020అనే అంశాన్ని ఏపీ విద్యాపరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ బోధించారు. ఆయన మాట్లాడుతూ నూతన జాతీయ విద్యావిధానం ద్వారా మనువాద భావజలాన్ని విద్యార్థుల మెదడుల్లోకి చొప్పిస్తున్నారన్నారు. రిజర్వేషన్లకు, మెరిట్‌కు, సీనియారిటీ పాతేస్తున్నారన్నారు. ఈ విద్యావిధానాన్ని రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం అమలుచేస్తూ పాఠశాల వ్యవస్థను ముక్కలు చేసిందన్నారు. విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తూ తెలుగు మాధ్యమాన్ని రద్దు చేసిందన్నారు. 117, 84, 85 జీవోలతో టీచర్ పోస్టులను పాఠశాలకు కుదిస్తుందని దుయ్యబట్టారు. ఖాళీగా ఉన్న 30వేల టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యారంగాన్ని రక్షించుకోవడానికి విద్యార్థులు సమరశీలంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ క్లాస్‌కు పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.సునీల్ అధ్యక్షత వహించారు. ప్రస్తుత విద్యారంగ పరిస్థితులు, విద్యార్థుల కర్తవ్యాలు అనే క్లాస్‌ను పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు యు.గనిరాజు బోధించారు. ఆయన మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం విద్యారంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిందన్నారు. కేజీటూ పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని, ఫీజు రీఎంబర్స్‌మెంట్ అందిస్తామన్న హామీ గాలిలో కలిసిపోయిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బిసి, ఈబిసి, మైనార్టీ విద్యార్థులకు పోస్టుగ్రాడ్యుయేషన్ విద్యను దూరం చేస్తూ ప్రభుత్వం తెచ్చిన 77జీవోను రద్దు చేయాలని, పాఠశాలల విలీనాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. ఈ క్లాస్‌లకు పీడీఎస్‌యూ రాష్ట్ర నాయకులు ఎం.ప్రకృతి అధ్యక్షత వహించారు. ఈ క్లాస్‌లో పీడీఎస్‌యూ జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎల్.రాజశేఖర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.వినోద్, జునేద్ బాషా, రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం.అంకన్న, రాష్ట్ర నాయకులు మయూరి, సాహిత్ లోకేష్, కర్నూలు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎస్.ఎం.డి.రఫి, కె.నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అరుణోదయ బీమశంకర్ విప్లవ గేయాలతో అలరించారు. విప్లవ పాటలకు పీడీఎస్‌యూ విద్యార్థినిలు చేసిన నృత్యాలు, కళారూపాలు ఆకట్టుకున్నాయి. సమరోత్సహంతో పీడీఎస్‌యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతులు నేటితో విజయవంతంగా ముగిశాయి.

## చంద్రబాబు చేస్తే ఒప్పు.. జగనన్న చేస్తే తప్పా.. : వెల్లాల

**ఆదోని, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీకి బ్రాహ్మణ నాయకులే లేనట్టుగా బిజెపి పార్టీలో అధికార ప్రతినిధి ఉన్న చెరువు రామకోటయ్యకు దేవాదాయ ధర్మాదాయ సలహాదారు పదవి ఇస్తామని చెప్పి తెలుగుదేశం పార్టీలో చేర్చుకుని1-6-2018లో చెరువు రామకోటయ్యకి పదవి ఇచ్చినప్పుడు ఈ ఎల్లో మీడియాకు ముఖ్యంగా ఈనాడు పత్రికల వారికి తెలియదా..చెరువు రామకోటయ్యకి రాజకీయ పునరావాసం కల్పించిన విషయం తెలియదా.. అని వైసిపి బ్రాహ్మణ అధ్యయన కమిటీ సభ్యులు వెల్లాల మధుసూదన్ శర్మ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఉంటూ రాష్ట్రంలో దాదాపు 50వేల కుటుంబ సభ్యత్వాలు కలిగి కరోనా సమయంలో ఏపిలో ఒక పార్టీ అధ్యక్షుడుగా ఉన్న చంద్రబాబునాయుడు కూడ ఏపిలో లేకుండ హైదరాబాద్‌లో ఇంటి నుండి బయటకు రాకుండ కూర్చుంటే ఒక బ్రాహ్మణ సంఘం నాయకుడిగా తన జాతిని కాపాడుకోవడం కోసం నెల్లూరు జిల్లా కృష్ణాపట్నం ఆనందయ్య తయారు చేసిన కరోనా ఆయుర్వేద మందు తీసుకుని వచ్చి రాష్ట్రవ్యాప్తంగా తిరిగి దాదాపుగా లక్షమంది బ్రాహ్మణులకు మందు పంపిణీ చేసిన నిస్వార్థ సేవకుడు జ్వాలాపురం శ్రీకాంత్ అటువంటి వ్యక్తిని గుర్తించి సిఎం జగన్‌మోహన్‌రెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖ సలహాదారుగా నియమిస్తే అటువంటి మంచి వ్యక్తికి పదవివస్తే అభినందించాల్సిన మీడియా విమర్శలు చేయడం చాలా భాదాకరమని విమర్శించారు. ముఖ్యంగా మీడియా సమాజాభివృద్ధికి తోడ్పదేలా ఉండాలి కానీ తప్పుడు సమాచారంతో ప్రజలను మభ్యపెట్టేలా ఉండకూడదని ఆయన హితవు పలికారు. 2019ఎన్నికల కంటే ఆరు నెలల ముందు జగన్ సమక్షంలో వైసిపిలో చేరి ఎన్నికల సమయంలో బ్రాహ్మణ ఓటర్లు అధికంగా ఉన్న 55నియోజకవర్గాలలో వైసిపికి ప్రచారం నిర్వహించిన శ్రీకాంత్‌కి సలహాదారు పదవి రావడం వలన పార్టీలో ఉండి అంకితభావంతో పనిచేస్తే తప్పకుండ సముచిత స్థానం ఉంటుందని జగన్ పార్టీలోని నాయకులకు సంకేతాలు పంపినట్లు అయిందని కనుక వైసిపి నాయకులు అంకితభావంతో పనిచేసి వైసిపి మళ్లీ అధికారంలోకి రావడానికి శక్తివంచన లేకుండ కష్టపడాలని మధుసూదన్ శర్మ కోరారు. వైసిపి సీనియర్ నాయకులు నఖాతే శ్యామ్‌ప్రసాద్ కూడ పాల్గొన్నారు.

## ఆర్టీవోను మర్యాదపూర్వకంగా కలిసిన హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రాంమోహన్

**పత్తికొండ, ఆగస్టు6, ప్రభాతవార్త:** ఆదోని ఆర్టీవో దీపికాను హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు రాంమోహన్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ పరిధిలో వాహనాలను సురక్షితంగా నడిపే విధంగా, నియమ నిబంధనల ప్రకారం డ్రైవర్లు డ్రైవింగ్ చేసే విధంగా మా ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయన కోరారు. ఆటో, జీపు డ్రైవర్లకు, ద్విచక్రవాహనదారులకు డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆయన కోరారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, డ్రైవర్లు సీటుబెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను తప్పక పాటించి ప్రమాదాల బారిన పడకుండా సురక్షితంగా ఉండే విధంగా, రోడ్డు నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించే విధంగా మా ప్రాంతంలో అవగాహన సదస్సులు నిర్వహించాలని ఆయన ఆర్టీవోను కోరారు.

## సిపిఐ పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తా

**హొళగుంద, ఆగస్టు 6, ప్రభాతవార్త :** సిపిఐ పార్టీ బలోపేతం కోసం అహర్నిషలు కృషి చేస్తానని ఆదోని సిపిఐ మండల కార్యదర్శి బసాపురం గోపాల్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ ఈ నెల 26,27,28తేదీల్లో విశాఖపట్నంలో జరగనున్న సిపిఐ 27వ రాష్ట్ర మహాసభల్లో తన ఉద్యమాలను గుర్తించి తనను ప్రతినిధిగా ఎన్నుకున్నందుకు రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హొళగుంద మండల కార్యదర్శి కాళింగ, సహాయ కార్యదర్శి సలాంసాబ్, కాళప్పాచారి తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

## హొళగుంద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మరో వైద్యుడిని నియమించండి : మండల ప్రజలు వినతి

**హొళగుంద, ఆగస్టు 6, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రానికి 130కి.మీల దూరంలో ఉన్న మారుమూల మండలమైన హొళగుందలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరో వైద్యుడిని నియమించాలని మండల ప్రజలు జిల్లా వైద్యశాఖ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా శనివారం మండల ప్రజలు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రస్తుతం ఓ మహిళా వైద్యురాలు విధులు నిర్వహిస్తున్నారన్నారు. కాగా 20వేలకుపైగా జనాభా కలిగి ఉన్న హొళగుందలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్దసంఖ్యలో మహిళలు, చిన్నారులు చికిత్స నిమిత్తం ఆసుపత్రికి వస్తున్నారన్నారు. అయితే వారికి సరైన చికిత్స అందక ఆదోని, బళ్లారి, శిరుగుప్ప తదితర ప్రాంతాలకు చికిత్స కోసం వెళ్తున్నారు. ఏదైన అత్యవసర చికిత్స కోసం ఆసుపత్రికి వస్తే చికిత్స అందించేవారు లేరని గ్రామప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్న వైద్యురాలు సరైన సమయానికి అందుబాటులో రాకపోవడంతో కొన్ని ప్రాణాలు కూడ గాల్లో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున మండల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకుని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మరోవైద్యుడిని నియమించాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరారు.

## గుంతకల్లు-దౌల్తాపురం గ్రామ రోడ్డు తాత్కాలికంగా పరిష్కారం

**:- వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ**

**చిప్పగిరి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు చిప్పగిరి మండల వైసిపి కన్వీనర్ గుమ్మనూరు నారాయణ ఆద్వర్యంలో దౌల్తాపురం-గుంతకల్లు రోడ్డుకు గ్రావెల్ వేసి తాత్కాలికంగా పరిష్కరించారు. అనంతరం వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ విలేకర్లతో మాట్లాడుతూ దౌల్తాపురం రోడ్డు పనులకు ఎస్టిమేషన్ అయిందని ప్రభుత్వం నుండి పనులకు అనుమతి వస్తే కాంట్రాక్టర్లకు తెలిపి పనులు ప్రారంభిస్తామన్నారు. వర్షాకాలం కావున దౌల్తాపురం గ్రామ ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడకుండ తాత్కాలికంగా సొంత ఖర్చులతో గ్రావెల్ వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పెద్ద శేకన్న, చిన్న శేకన్న, పంచాయతీ కార్యదర్శి సుధీర్ కుమార్‌లు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులను కొట్టిన వార్డెన్‌ను సస్పెండ్ చేయాలి

**బనగానపల్లెరూరల్, ఆగస్టు6, ప్రభాతవార్త:** బనగానపల్లె బిసి హాస్టల్ వార్డెన్ నాగేంద్ర హాస్టల్ లో ఉండి ఇంటర్ చదువుకుంటున్న విద్యార్థులను కారణంలేకుండా చితకబాదారని ఆయనను సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు నంద్యాల జిల్లా సహాకార్యదర్శి ఎర్రిస్వామి, నియోజకవర్గ కార్యదర్శి పవన్ కళ్యాణ్‌లు డిమాండ్ చేశారు. శనివారం వారు సీపీఐ కార్యాలయంలో మాట్లాడుతూ రవ్వలకొండ పై ఉన్న బిసి హాస్టల్ విద్యార్థులను చెప్పుడు మాటలు విని విద్యార్థులను వివరాలు అడగకుండా చితకబాదారని ఆయనను సస్పెండ్ చేయాలని ఆయన పై పోలీస్ చర్యలు తీసుకోవాలని వారు తెలిపారు. హాస్టల్ వార్డెన్ విధులకు సరిగా హాజరుకాకుండా మెను ప్రకారం విద్యార్థులకు భోజన సదుపాయాలు కల్పించకుండా ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. వార్డెన్ నాగేంద్ర నిర్వాకాన్ని ప్రశ్నించిన ఇంటర్ విద్యార్థుల పై ఆయన చేయి చేసుకోవడం అక్కడ జరుగుతున్న సంఘటనలకు పరాకష్టంగా తెలిపారు. హాస్టల్‌లో జరిగిన ఈ సంఘటన బయటకు చెబితే హాస్టల్ నుంచి పంపించివేస్తానని బెదిరింపులకు పాల్పడ్డారని వారు తెలిపారు. ఇటువంటి హాస్టల్ వార్డెన్ పై అధికారులు చర్యలు తీసుకోకుంటే ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం తరుపున ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు రాంమోహన్, వినోద్, చంద్ర, హరీష పాల్గొన్నారు.

## సచివాలయాల ద్వారా మెరుగైన సేవలు



**నంద్యాల రూరల్ , ఆగస్టు 6, ప్రభాతవార్తః** రాష్ట్ర ప్రభుత్వం సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన సేవలను అందిస్తుందని మండల విస్తరణాధికారి మహీందర్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పులిమద్ది, రాయమాల్పురం, మునగాల గ్రామాలలో ఆయన పర్యటించారు. రాయమాల్పురంలో నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రజలు పట్టణాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు రాకుండా గ్రామాల్లో ఉండే సచివాలయాల్లోనే తమ సమస్యలను పరిష్కరించుకోవచ్చనా న్నరు. సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిస్కరించేందుకు కృషిచేయాలన్నారు. పులిమద్ది సచివాలయంలో రికార్డులను తనిఖీచేసి సంతృప్తివ్యక్తం చేశారు. అలాగే గ్రామీణ ప్రజలు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే ఎలాంటి రోగాలు రావన్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో మురికినీరు నిల్వవున్నచోట స్ప్రేచేయాలని పంచాయితీ కార్యదర్శిని అదేశించారు. ఈయన వెంట సర్పంచ్ పార్వతమ్మ, పూల శ్రీను, కార్యదర్శి వెంకటేష్, విశ్వనాథ్‌రెడ్డి, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్ర ఉప్పరి సంఘం డైరెక్టర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే శ్రీదేవి



పత్తికొండ, ఆగస్టు6, ప్రభాతవార్త: పత్తికొండ పట్టణానికి చెందిన వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్, రాష్ట్ర ఉప్పరి సంఘం డైరెక్టర్ బజారప్పను పత్తికొండ నియోజకవర్గ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి శనివారం పరామర్శించారు. బజారప్ప లివర్ సంబంధిత సమస్యతో కర్నూలు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే శ్రీదేవి పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితిని కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. బజారప్పకు మెరుగైన వైద్యం అందించాలని సంబంధిత డాక్టర్లకు ఆమె సూచించారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాక్షించారు. ఎమ్మెల్యే వెంట మల్లికార్జునరెడ్డి ఉన్నారు.

# స్వచ్ఛభారత్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలి - సిఐటియు

వెల్దుర్తి, ఆగస్టు6, ప్రభాతవార్త : స్వచ్ఛభారత్ కార్మికుల వేతనాలు విడుదల చేయాలని సిఐటియు జిల్లానాయకులు నాగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక వెల్దుర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం ఆయన స్వచ్ఛభారత్ కింద పనిచేస్తున్న స్కావెంజర్లు, గ్రీన్‌అంబాసిడర్లు, కార్మికులతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 14 నెలలుగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను కేంద్రప్రభుత్వం వెంటనే జమ చేయాలన్నారు. పెండింగ్ వేతనాలు, కార్మికుల పనిభద్రతకై ఈనెల 8న కర్నూలు కలెక్టరేట్ వద్ద చేపడుతున్న ఆందోళనను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మద్దిలేటి, శివరాముడు, వెంకటేశ్వర్లు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# '14వ రోజుకు చేరిన ఎమ్మార్పీస్ దీక్షలు'

కొలిమిగుండ్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త : కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయ ఆవరణంలో ఎమ్మార్పీస్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారం 14వ రోజుకు చేరాయి. ఎమ్మార్పీస్ జిల్లా నాయకులు నాగేశ్వరరావు మాదిగ ఆధ్వర్యంలో కుళ్లాయప్ప, రామయ్య, థామస్, నాగన్న, కిట్టు, సురేష్, సుబ్బరాయుడు తదితరులు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా నాగేశ్వరావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతోనే మాదిగ ఉప కులాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే ఎస్సీ వర్గీకరణబిల్లుకుచట్టబద్దత కల్పించాలని డిమాండ్ చేశారు.

# ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ "హర్ ఘర్ తిరంగ "

## కొండారెడ్డి బురుజు వద్ద వేడుకలు



కర్నూలు, ఆగస్టు 06, ప్రభాతవార్త : కొండారెడ్డి బురుజు వద్ద ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ "హర్ ఘర్ తిరంగ " కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ గారి ఆదేశాల మేరకు టూరిజం శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేశభక్తి, చారిత్రిక అంశాలకి సంబంధించిన ఫోటో ఎగ్జిబిషన్ కు ప్రజల నుండి విశేష ఆకర్షణ వస్తుందని పర్యాటక శాఖ అధికారి బి.వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటక శాఖ అధికారి మాట్లాడుతూ జిల్లాలోని ప్రజలందరికీ దేశభక్తి పెంపొందించేలా ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ "హర్ ఘర్ తిరంగ " కార్యక్రమంలో భాగంగా దేశభక్తి, చారిత్రక అంశాలపై ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. తొలుత మన జిల్లా స్వాతంత్ర్య సమరయోధుడు అమరవీరుడైన సర్దార్ నాగప్ప కుమారుడు సర్దార్ బుచ్చిబాబు కుటుంబ సభ్యుల సమేతంగా ఫోటో ఎగ్జిబిషన్ ను తిలకించారని పేర్కొన్నారు. అదే విధంగా ఫోటో ఎగ్జిబిషన్ తిలకించడానికి వచ్చిన కె వి ఆర్ కళాశాల విద్యార్థులను ఉద్దేశించి కర్నూలు జిల్లాలో ప్రాముఖ్యత కలిగిన పర్యాటక ప్రదేశాలు, దేవాలయాలు అలాగే స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. అలాగే ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ "హర్ ఘర్ తిరంగ " కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు 11 వ తేదీన ఉదయం 10.30 గంటలకు పురావస్తు మరియు పర్యాటక శాఖ ఆధ్వర్యంలో పాఠశాల మరియు కళాశాల విద్యార్థుల చేత నిర్వహించే హెరిటేజ్ వాక్ పాత కంట్రోల్ రూమ్ నుండి కొండారెడ్డి బురుజు వరకు నిర్వహించడం జరుగుతుందని ఇందులో జిల్లా కలెక్టర్ గారు పాల్గొంటారని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర పురావస్తు శాఖ కన్సర్వేటివ్ అసిస్టెంట్ దాకా రెడ్డి, కె వి ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఇందిర శాంతి, లెక్చరర్స్, పర్యాటక శాఖ సిబ్బంది మరియు కె వి ఆర్ కళాశాల విద్యార్థినులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల సర్జరీ విభాగంలో అడ్వాన్స్ లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స



శస్త్రచికిత్స అనంతరం కోలుకున్న బాలిక

కర్నూలు న్యూసిటీ, ఆగస్టు 6, ప్రభాతవార్త: కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో చిన్నపిల్లల సర్జరీ విభాగంలో అడ్వాన్స్ అప్రోస్కోపిక్ నెఫ్రాక్టమి శస్త్ర చికిత్సలు చేశారు. ఈసందర్భంగా డా.సునీల్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో మొట్టమొదటి సారిగా కర్నూలు సర్వజన వైద్యశాలలో తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా అలంపూర్ నివాసి అయిన జిస్మిత అనే 9 నెలల చిన్నారికి కిడ్నీకి సంబంధించిన శస్త్ర చికిత్స చేశారు. చిన్నారి యొక్క కుడి మూత్రపిండం పూర్తిగా పాడవడంతో పనిచేయకపోవడం వల్ల అడ్వాన్స్ లా ప్రోస్కోపిక్ నెఫ్రాక్టమి శస్త్ర చికిత్స ద్వారా కుడి మూ త్ర పిండమును పూర్తిగా తొలగించి సర్జరీని విజయవంతం చేశారని తెలిపారు. ఇటువంటి అడ్వాన్స్ శస్త్ర చికిత్స ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించడం చాల సంతోషం గా ఉందన్నారు. ఆసుపత్రిలో అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రోత్సహిస్తు అందుకు సహకరిస్తున్న సూపరింటెండెంట్ నరేంద్రనా ధ్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. జిస్మిత తల్లి మాట్లాడుతూ నాకూ తురుకు పున:జన్మనిచ్చారని ఇటువంటి శస్త్ర చికిత్సలు ప్రభుత్వాసుపత్రిలో జరగడం పేద ప్రజలకు ఎంతో మేలు అన్నారు. కార్యక్రమా నికి డా.శివకుమార్, అనిస్థీషియా డా.హరికృ ష్ణ, చిన్నపిల్లల సర్జరీ విభాగాధిపతి డా.సునీ ల్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

# పంటల భీమా తక్షణమే జమచేయాలి

నందవరం, ఆగస్టు 6, ప్రభాతవార్త: రైతుల పంటల భీమా ఇన్సూరెన్స్ డబ్బులను తక్షణమే రైతుల ఖాతాల్లో జమచేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు పంపన్న గౌడ్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన నందవరంలో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్భాటాలకు ఎక్కువ చేతలకు తక్కువ అన్నవిధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. రైతుల పంటల భీమాను రైతుల ఖాతాలకు జమచేస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేసుకొని కేవలం కొంతమంది రైతులకు మాత్రమే జమచేసి మిగతా వాళ్లకు జమచేయకుండా చేతులేత్తేయడం రా ష్ట్ర ప్రభుత్వానికి సిగ్గుచేటన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో ఎక్కడ అభివృద్ధి చేయకుండా ప్రజల ముఖానికి మసిపూసి మారడుకాయ్ చేసే పద్ధతిలో పరిపాలిస్తుందన్నారు. ప్రభుత్వం గడప గడపకు వైయస్ఆర్ ప్రభుత్వం అంటూ వారు చేసిన అభివృద్ధి గురించి తెలియజేయడానికి గ్రామాలకు వస్తున్నారని ప్రజలు నిలదీయాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే భీమాను రైతుల ఖాతాల్లో జమచేయాలని లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ ప్రజాసంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. సిపిఐ మండల కార్యదర్శి గిడ్డయ్య, మండల సహాయ కార్యదర్శి విజేంద్ర, మిన్నల్లా, దస్తగిరి, రవి పాల్గొన్నారు.

# తల్లిపాల కోసం మరో అడుగు ముందుకు

బండిఆత్మకూరు, ఆగస్టు 6, ప్రభాతవార్త: మహిళలకు మాతృత్వం గొప్ప అనుభూతి దానిని పొందాలని అందరు అశపడతారు. ఆగష్టు 1 నుంచి 7వ తేది వరకు ప్రపంచవ్యాప్తంగా తల్లిపాలవరోత్సవాలు నిర వ్రహించబడతాయి. 2022 సంవత స్రరం తల్లిపాలకోసం మరో అడుగు ముందు అనే టీమ్ తల్లిపాల వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయి. అందులో భాగంగా బండిఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం నందు శనివారం తల్లిపాల వారోత్సవాల్లో శాంతిరాం నర్సింగ్ విద్యార్థులు లఘునాటికను ప్రదర్శించారు. ఈసందర భంగా డా.లింగన్న మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. పాలుపట్టె విధానం పాలుపట్టె సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలిపారు. డా.శ్రీనివాసులు మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంతో సమానం బిడ్డ శారీరక, మానసిక, ఎదుగుదలకు అవసరమైన కొవ్వులు, పిండిపదార్థాలు, ప్రొటీన్లు, పోషకాలన్ని తల్లిపాలలో సమతూకంలో ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో సిహెచ్ఓలు, ఎంపిహెచ్ఇఓలు, ఇతర ఆరోగ్యసిబ్బంది, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# బిడ్డలకు తల్లి పాలే శ్రేయస్సుకరము-ఖాదరుబాష

కోవెలకుంట్ల, ఆగస్టు 6, ప్రభాతవార్త : సంటిబిడ్డలకు తల్లి పాలే చాలా శ్రేష్టమని చైల్డుఫండ్ కోఆర్డినేటరు ఖాదరు బాషా అన్నారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకుని సంజామల మండలంలోని ముదిగేడు గ్రామంలో తల్లిపాలవారోత్సవాలు చైల్డుఫండ్ నేతృత్వంలో నిర్వహించారు. ఇందులో సంజామల మెడికల్ ఆఫీరు రవికుమారు,. చైల్డుఫండ్ కోఆర్డినేటరు ఖాదరుబాషాలు హాజరు కావడము జరిగింది. ఈసందర్భముగా వారు మాట్లాడుతూ సంటి బిడ్డలకు చాలా మంది తల్లులు తమ అమూల్యమైన ఎంతో పోషకవిలువలున్న తల్లిపాలను తాపకుఎండా డబ్బాపాలు తాపుతున్నారని చెప్పారు. ఈవిధముగా చేయడము వల్ల సంటి బిడ్డలు తక్కువ కాలంలో వ్యాదులు బారిన పడే అవకాశము ఉందని చెప్పారు. కావున బిడ్డలకు తల్లిపాలే ఎంతో శ్రేయస్సుకరమని చెప్పారు. అనంతరము వారోత్సవాలకు హజరైన బాలింతలకు ఎండుద్రాక్ష, కర్జూరాలను కోఆర్డిటనే ఖాదరుభాష అందించారు. ఈకార్యక్రమంలో అంగనంవాడీ వర్కరు ఉమాదేవి, మహిళా పోలీసుగౌసియా, సచివాలయం నుండి సుబ్బమ్మ, తదితరులు పాల్గొనా న్నరు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం - ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శోభారాణి

వెల్దుర్తి, ఆగస్టు6, ప్రభాతవార్త : తల్లిపాలు బిడ్డ కు శ్రేయస్కరం అని వెల్దుర్తి మండల ఐసిడిఎస్ సెక్టార్ సూపర్‌వైజర్ శోభారాణి అన్నారు. వెల్దుర్తి పట్టణంలోని 1వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆమె తల్లులకు తల్లిపాల వారోత్సవాల గురించి వివరించారు. పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలే త్రాపాలని, డబ్బాపాలు త్రాపరాదన్నారు. తల్లిపాలు త్రాపడం వల్ల శిశువులో వ్యాధినిరోధక శక్తి ఎక్కువగా పెరుగుతుందన్నారు. శిశువు పుట్టిన నాటి నుంచి 6 నెలల వరకు తల్లిపాలు త్రాపాలని 7వ నెలలో అనుబంధ ఆహారం బాలామృతంతో మొదలుపెట్టాలన్నారు. ఈనెల 1నుంచి 8వ తేది వరకు నిర్వహించే తల్లిపాల వారోత్సవాలను మండలంలోని అన్ని గ్రామాల అంగన్‌వాడీ కేంద్రాల్లో తమ సిబ్బంది చేసు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేం ద్రాల టీచర్లు, ఆయాలు, తల్లులు, గర్భిణీలు, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య ఉద్యమంలో అల్లూరు సీతారామరాజు పాత్రపై పోటీలు

నంద్యాల హాస్పటల్, ఆగష్టు 6, ప్రభాతవార్త: కళారాధన నంద్యాల అధ్వర్యంలో దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురష్కరించుకొని అజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం రామకృష్ణ డి గ్రీ కళాశాల అవరణలో ఉన్న వివేకానంద అడిటోరియంలో కళారాధన ప్రధాన కార్యదర్శి డా.రవికృష్ణ, లయన్స్‌క్లబ్‌కార్యదర్శి కూర ప్రసాద్, రంగనాథ్, రామచంద్ర అధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. 75 సంవత స్రరాలు స్వాతంత్ర్య దేశంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధి అనే అంశంపై హిందీలో సా వ్రతంత్ర్య ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు పాత్ర అంశాలపై వ్యాసరచన పోటీలలో జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించారు. విద్యార్థులు అసక్తికరంగా ఈపోటీల్లో పాల్గొనా న్నరు. సీనియర్ క్విజ్ పోటీల్లో రోటరీ ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు, బాల అకాడమి పాఠశాల విద్యార్థులు, అనిఫ్‌నగర్ రోటరీ పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. ఈవిజేతలకు బహుమతులను అందజేశారు. ఆదివారం కళారాధన అధ్వర యంలో చిత్రలేఖన పోటీలతో పాటు నీ జీవిత లక్ష్యం ఏది? ఏవిధంగా లక్ష్యాన్ని చేరుకుంటారు అనే అంశంపై ఆంగ్లంఠ వకృత్వపు పోటీలు నిర్వహిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానం

మంత్రాలయం, ఆగస్టు 6, ప్రభాతవార్త: తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానమని, మొదటి ఆరు నెలల వరకు బిడ్డలకు తప్పకుండా తల్లిపాలు పెట్టాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ నాగలక్ష్మి అన్నారు. శనివారం మంత్రాలయంలో తల్లిపాల వారోత వ్సాలలో భాగంగా అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ మాట్లాడుతూ తల్లిపాలు పిల్లలలో వ్యాధినిరోధక శక్తి పె ంచుతుందన్నారు. బిడ్డలు తల్లిపాలు తాగడం వలన జ్ఞాపకశక్తి పెరగడంతో పాటు తల్లికి, బిడ్డకు అనుబంధం ఏర్పాడుతుందన్నారు. అదేవిధంగా పిల్లలకు క్యాన సర్ వ్యాధులు వచ్చే అవకాశాలు తక్కువగా ఉంటాయ ని సెలవిచ్చారు. కాబట్టి తల్లులు తప్పకుండా పిల్లలకు పాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుమిత్ర, స్వప్న, భీమేశ్వరి, ప్రమీలమ్మ, శ్వేత, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ వ్యవస్థను కుల నిర్మూలనతో అంతమొందిద్దాం

కోసిగి, ఆగస్టు 6, ప్రభాతవార్త: కులమే ఆయుధంగా పెరిగిన ఈ దోపిడీ వ్యవస్థను కుల నిర్మూలనతో అంతమొందిద్దామని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శిఎండి ఆనంద్‌బాబు అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నభూంపల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కెవిపిఎస్ జెండా ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆనంద్‌బాబు మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి సుమారు 75 సం.లు పూర్తి అయినా సమాజ ంలో నేటికీ కులజాడ్యం తగ్గలేదని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని కులవ్యవస్థ కేవలం భారతదేశంలో మాత్రమే ఉందన్నారు. నేటికీ కుల దురహంకార హత్యలు జరుగుతున్నట్లు చెప్పారు. అనంతరం జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి హనుమంతు, జిల్లా ఉపాధ్యక్షులు చిన్న మారయ్య, గ్రామ సర్పంచ్ హుసేని, రాముడు, వీరేష్, నాగేంద్ర, రామాంజినేయులు, ముక్కరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రాతకోట గ్రామాన్ని సందర్శించిన ఎంపిడిఓ

పగిడ్యాల, అగస్టు 5, ప్రభాతవార్త : పగిడ్యాల మండలం పడమర ప్రాతకోట గ్రామాన్ని శనివారం ఎంపిడిఓ వెంకటరమణ సందర్శించారు. గ్రామ సచివాలయం తనిఖీచేశారు. గ్రామములోని పురవీదుల్లో పర్యటించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, ప్రధాన రహదారికి ఎడమవైపున ఉన్న డ్రైనేజిని ఎంపిడిఓ వెంకటరమణ పరిశీలించారు. గ్రామస్తులు పలుసమస్యలను ఎంపిడిఓ దృష్టికి తెచ్చారు. స్పందించిన ఎంపిడిఓ గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు గాను ప్రత్యేక దృష్టిసారించాలనీ పంచాయతీ కార్యదర్శిని ఎంపిడిఓ వెంకటమరణ అదేశించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మాపురం, ప్రాతకోట పంచాయతీ కార్యదర్శులు, గ్రామస్తులు డాక్టర్ నాగేశులు, అంబటి శివశంకరెడ్డి పాల్గొన్నారు.

# విద్యార్థులకు దశ,దిశ నిర్దేశం చేసిన ఎస్ఐ నాగార్జున

పగిడ్యాల, అగస్టు 6, ప్రభాతవార్త : పగిడ్యాల అదర్శపాఠశాలలో శనివారం విద్యార్థులకు ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున దశ,దిశ నిర్దేశం చేశారు. ప్రిన్సిపాల్ సుజన అధ్యక్షతన పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు అవహాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ముచ్చుమర్రి ఎస్ఐ నాగార్జున మాట్లాడుతూ విద్యార్థులకు క్రమశిక్షణ తప్పనిసరిఅన్నారు. క్రమశిక్షణతో ఏదైనా సాధించవచ్చన్నారు. విద్యార్థిదశనుంచి క్రమశిక్షణ అలవరుచుకోవాలనీ అప్పుడే అనుకున్న గమ్యం చేరుకోగలరన్నారు. అదేవిధంగా దిశ, అప్లికేషన్, ర్యాగింగ్, చైల్డ్ మ్యారేజ్, ఫోక్స్ కేసుల పై ఎస్ఐ నాగార్జున అవహగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల, ఉపాధ్యాయబృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితా కుటుంబాన్ని పరామర్శించిన టీడీపీ నాయకులు

కౌతాళం, అగస్టు06, ప్రభాతవార్త ; కౌతాళం మండలంలోని చిరుతపల్లి గ్రామంలో శుక్రవారం సాయంత్రం పిడుగుపాటుకు గురై కార్యకర్తలు అలయ్య సోదరుడు గుడిసిలి బసప్ప చనిపోయారు. వారి కుటుంబాన్ని మంత్రాలయం ఇన్‌చార్జి పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు పరామర్శించారు. రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని దివాకర్‌రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేష్‌నాయుడు, టీడీపీ సీనియర్ నాయకులు సిద్దప్ప, సూర్య ఉవత లింగేష్, మౌనేష్, నాగరాజు, రోహిత్ చూడి గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధితా కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

# పెద్దల పట్ల గౌరవభావం కలిగి ఉండాలి

ఆదోనిటౌన్, అగస్టు06, ప్రభాతవార్త ; విద్యార్థులు జీవితంలో క్రమశిక్షణతో పాటు పెద్దల పట్ల గౌరవభావం కలిగి ఉండాలని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ అనుపమ సూచించారు. శనివారం స్థానిక రెండో బ్రాంచి భాష్యం పాఠశాలలో ప్రెషర్స్‌డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ పాల్గొని విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంగీత, అనిల్‌కుమార్, రవివర్మ, నవాజ్‌ఫాతిమా, శివరాజ్, పరశురామ్ పాల్గొన్నారు.

# బడ్డకు తల్లిపాలే శ్రేయష్కరం

ఓర్వకుల్లు, ఆగష్టు 6, ప్రభాతవార్త: బిడ్డ కు తల్లిపాలు పట్టించడం శ్రేయస్కరమని డా.రజనీ తెలిపారు. ప్రపంచ తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా శనివారం ఉశేనాపురం అంగన్‌వాడీ కేంద్రంలో వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర భంగా డాక్టర్ మాట్లాడుతూ బిడ్డకు తల్లిపాలు శ్రేయస్కరమని డబ్బాపాలు మంచివికావని డబ్బాపాల వల్ల పిల్లలు అనారోగ్యానికి గురవుతారని చిన్నపిల్లల తల్లులు తప్పనిసరిగా తమబిడ్డలక తల్లిపాలే తాపాలని కోరారు. కార్యక్రమంలో ఎఎన్ఎం నాగశిరోమణి, ఆశాకార్యకర్త రాములమ్మ, రోజారమణి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# చిరుతపల్లి అల్లయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఉలిగయ్య



కౌతాళం, ఆగస్టు06, ప్రభాతవార్త ; పిడుగుపా టుకు కారనంగా చిరుత పల్లి టీడీపీ నాయకులు అల్లయ్య సోదరుడు పెద్ద హను మయ్య మృతిచెందారు. విషయం తెలుసుకున్న టీడీపీ సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య శనివారం గ్రామానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్కే గోవిందు, మణి, యంకన్న, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు

## మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిరాదీప్తి

ఆదోనిటౌన్, ఆగస్టు06, ప్రభాతవార్త ; ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదని, నిబంధనలు పాటించకపోతే తగిన చర్యలు తప్పవని మోటార్‌వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిరాదీప్తి అన్నారు. శనివారం స్థానిక ఆర్టీఓ కార్యాలయం వద్ద డ్రైవింగ్ లైసెన్సు కోసం వచ్చిన వాహనదారులు, ఆటో డ్రైవర్లకు నిబంధనలపై ఆమె అవగాహన కల్పించారు. ప్రతిఒక్క వాహనదారుడు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన రికార్డులను కలిగి ఉండాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. హెల్మెట్ టూవీలర్స్ వాహనదారులు తప్పనిసరిగా ధరించాలన్నారు. అధికంగా ప్రయాణికులను వాహనాల్లో తరలించరాదన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతిఒక్కరు సహకరించాలన్నారు. నిబంధనలు పాటించకపోతే వాహనాలను సీజ్‌తో పాటు చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ ఆజామ్ పాల్గొన్నారు.

# వ్యవసాయ మీటర్లపై రైతులు విముఖత -గౌవరం భాధ్యత పెరుగుతుంది

మిడుతూరు, ఆగష్టు 6, ప్రభాతవార్త: మండలంలోని రోళ్ళపాడు గ్రామంలో శనివారం విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణంలో విద్యుత్‌శాఖ అధికారులు వ్యవసాయ విద్యుత్ మోటార్ల ఏర్పాటుపై రైతులతో సమీక్షాసమావేశం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా ఏడిఇ శ్రీనువాసులు మాట్లాడుతు రైతులు తమ వ్యవసాయ విద్యుత్ మోటార్లకు మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. దీంతో రైతులకు ఎలాంటి నష్టం వాటిల్లదని, బ్యాంక్ ఖాతా రైతు పేరు ఏర్పాటు చేసే రైతులు వాడుకుంటున్న విధ్యుత్‌కు సంభందించిన బిల్లు మొత్తం ఖాతాలో జమచేసి ప్రభుత్వమే డ్రా చేసుకుంటుందన్నారు. ఇందువల్ల రైతులు తాము విధ్యుత్‌ను ఎంత వాడేది తెలుస్తుందన్నారు. దీంతో రైతులు తాము విద్యుత్ బిల్లులు చెల్లిస్తున్నామనే గౌవరం అంతకంటే ముఖ్యంగా తమపై మరింత భాధ్యత పెరుగుతుందన్నారు. నాణ్యమైన విధ్యుత్ సరఫరా చేయడానికి అవకాశముంటుందనిఏ.డి.తెలిపారు. కాని ఈ విషయంపై రైతులు విముఖత వ్యక్తం చేశారు. తాము అకౌంట్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వం నుండి డబ్బులు జమ కానప్పుడు అందులో ఉన్న తమ సొంత డబ్బు డ్రా అయ్యే ప్రమాదం వుందని రైతులు ఆంధోళన వ్యక్తం చేశారు. అయితే జీరో అకౌంట్ చేయండని అధికారులు సూచించారు. అయిన ఇవన్ని ఎందుకు ప్రస్తుతం అమలు అవుతున్న పద్దతి వల్ల నష్టం లేనప్పుడు కొత్త పద్దతులెందుకని రైతులు ప్రశ్నించారు. మోటారుకు మీటరు బిగించి వాడిన విద్యుత్ బిల్లు చెల్లించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని, భవిషత్తులో ఉచిత విద్యుత్తును విడతల వారిగా రద్దు చేసే ప్రమాదం వుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఏదిఏమైన విద్యుత్‌శాఖ అధికారులు మీటర్ల ఏర్పాటుపై రైతులకు అర్థమయ్యేలా వివరించే ప్రయత్నంచేసినా రైతులు అయిష్టత వ్యక్తం చేశారు. మరి ఈ విధ్యుత్ మీటర్ల షాక్‌కు ఎవరు బలైతారో వేచి చూడాలి. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎ.ఇ.క్రాంతికుమార్, విధ్యుత్ సిబ్బంది, సర్పంచ్ స్వామిరెడ్డి పాల్గొన్నారు.



# మున్సిపాలిటిలో వెలసిన అవినీతి నిరోధక బ్యానర్

## - లంచాల అధికారుల్లో గుండెల్లో గుబేలు - లంచం అడిగితే 14400కు కాల్‌చేయాలి

నంద్యాల విద్య, ఆగష్టు 6, ప్రభాతవార్త: అవినీతికి నిలయమైన మున్సిపల్ కార్యాలయంలో చిన్నపనికి, పెద్ద పనికి లంచాలకు అడ్డుకట్ట వేసేందుకు మున్సిపల్ కమిషనర్ రవిచ ంద్రారెడ్డి ప్రతే ్యక చర్యలు తీసుకోవడంతో అవినీతి అధికారుల్లో అందోళన మొదలైంది. శనివారం నంద్యాల మున్సిపల్ కార్యాలయంలో ఏవరైనా లంచం అడిగినా అవినీతికి పాల్పడినా టోల్ ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని మున్సిపల్ కమిషనర్ పేరుతో బ్యానర్ వెలసింది. మున్సిపల్ కమిషనర్‌గా ఇటీవలనే బాధ్యతలు చేపట్టిన రవిచంద్రారెడ్డి తన ఇంటిని ముందుగా బాగుచేసుకునే ఉద్దేశ్యంతో ప్రక్షాలన కార్యక్రమాన్ని అఫీసు ద్వారానే మొదటలుపెట్టడం పట్టణంలో సంచలనం రేకెత్తింది. మున్సిపాలిటిలో ఏ పని జరగాలన్నా లంచం ఇవ్వనిదే పనులు జరగవనే అరోపణలున్నాయి. మరోవైపు రెవిన్యూ, టౌన్ ప్లానింగ్ శాఖల్లో జరుగుతున్న తతంగం కట్టడి చేసేందుకే ఇలాంటి చర్యలకు పూనుకున్నట్లు తెలుస్తోంది. కార్యాలయానికి వచ్చినప్రతి ఒక్కరికి ఈ అవినీతి అంశం పట్టణంలో ప్రతిఒక్కరి నోట చర్చకు దారితీసింది. ఇల్లుకట్టుకోవాలన్నా లంచం, పేరుమార్చుకోవాలన్నా లంచంతో మున్సిపాలిటిలో అధికారులు పేరుకెక్కారన్న అరోపణలు వినిపిస్తున్నాయి. పట్టణంలో అక్రమణలు అధికమయ్యాయి. రెవిన్యూ విభాగంలో, టౌన్‌ప్లానింగ్ విభాగంలో అవినీతి విలయతాండవం చేసు ందన్న గుస గుసలు సిబ్బంది నుంచే వినిపిస్తున్నాయి. ఏ పనికావాలన్నా లంచం లేదని ఈకార్యాలయంలో పనులు జరగవనే నానుడి ఉంది. దీంతో మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి బ్యానర్ ఏర్పాటు చేయడం పట్టణ ప్రజలు అనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఏవరైనా లంచం అడిగితే టోల్‌ఫ్రీ నంబర్ 14400కు ఫోన్ చేయాలని, అవసరమైతే విడియోతీసి వాయిస్ రికార్డు సైతం అప్లోడ్ చేసి ఫిర్యాదుచేయవచ్చన్నారు. ఈసంఘటనతో మున్సిపాలిటిలో కొంతవరకైనా మార్పువచ్చే అవకాశం కనిపిస్తున్నట్లు పట్టణ ప్రజలు అశిస్తున్నారు.

# ఎంపీ గోరంట్ల మాదవ్ తన పదవికి రాజీనామా చేయాలి

కర్నూలు న్యూసిటీ, ఆగష్టు 6, ప్రభాతవార్త: హిందూపురం పార్లమెంట్ సభ్యులు గోరంట్ల మాధవ్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని శనివారం టిడిపి పార్టీ కార్యాలయంలో టిడిపి అనుబంధ సంఘాల నాయకులు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మూడు సంవత స్రరాల కాలంలో వైసీపీ నాయకుల నుండి మహిళల మాన ప్రాణాలకు రక్షణ కరువైందన్నారు. టిడిపి స్టూడెంట్ ఫెడరేషన్, టిడిపి బిసి సెల్, మైనార్టీ సెల్, ఎస్సీ సెల్ కమిటీల అధ్వర యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి గోరంట్ల దిష్టిబొమ్మయాత్రకు శవయాత్ర నిర్వహించి దగ్ధం చేయడం జరిగిందన్నారు. ఏ వైసీపీ నాయకుడి దగ్గరికి వెళ్లినా ఎప్పుడు ఏమి జరుగుతుందోనని మహిళలు అందోళనలో ఉన్నారన్నారు. నిన్నటి గోరంట్ల మాధవ్ సంఘటన పూర్తి అవమానకరంగా ఉందనీ, ఇంత జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు నోరు విప్పడం లేదని ప్రశ్నించారు. వైయస్ఆర్‌సిపి అంటే రాసలీల పార్టీ అని నిరూపించారన్నారు. మున్సిపల్ చైర్మన్‌తో అసభ్యంగా ప్రవర్తించినప్పుడు, వైసీపీ ఎమ్మెల్యేలు క్యాబరేడ్యాన్సులు చేయించినప్పుడు వారిపై చర్యలు తీసుకుని వుంటే ప్రస్తుతం మాధవ్ ఇంత దుర్మార్గంగా ప్రవర్తించేవారు కాదన్నారు. మాధవ్ చేసిన ఢిల్లీస్థాయిలో రెండు రాష్ట్రాలకు మచ్చతెచ్చారన్నారు. వైయస్ఆర్‌సిపి అంటే యువజన శృంగార కామ పిశాచుల పార్టీగా మారిందన్నారు. ఇలాంటి మృగాలకు ప్రజలే బుద్దిచెప్పాలని సూచించారు. సోమిశెట్టి నవీన్, ప్రధాన కార్యదర్శి పిజి గోపినాథ్, తెలుగు యువతం పార్లమెంట్ అధ్యక్షులు ఎస్ అబ్బాస్, ఎస్సి సెల అధ్యక్షులు ధరూర్‌జేమ్స్, మహిళా కమిటీ అధ్యక్షురాలు కిరన్మయి, నగర అధ్యక్షులు గున్నా మార్క్ అధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో ఏసు, ఎస్ వలి, హనుమంతరావు చౌదరి, జయకృష్ణ, రామకృష్ణబాబు, నాగేశ్వరచౌదరి, సముద్రాల శ్రీదర్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కడ గాలిపిలిస్తే హాస్పటల్‌కే

## -గడప గడప అంటూ పారిశుద్యాన్ని వదిలేసిన అధికారులు

కర్నూలు మున్సిపాలిటి, ఆగష్టు 6, ప్రభాతవార్త: గడప గడప అంటూ పారిశుద్యాన్ని వదిలేసిన అధికారులు పట్టణ పౌర సంక్షేమ సంఘం బృందం పర్యటనలో బయటపట్ట భయంకర పరిస్థితులు కెసి కెనాల వెంట చెత్త దిబ్బలతో మురికికూపంలా మారింది. అక్కడ గాలిపిలిస్తే హాస్పటల్‌కి వెళ్లె పరిస్థితి దాపురించింది. శనివారం ఉదయం పట్టణ పౌర సంక్షేమ సంఘ ప్రతినిధి బృందం ధర్మపేట నుంచి బంగారుపేట మీదుగా వినాయక ఘాట్ వరకు పారిశుద్యంపై పరిశీలన చేస్తు పర్యటించడం జరిగిందన్నారు. నీటిపారుదల అఫీసు, బంగారుపేట, వినాయక గాట్, కెసికెనాల్ గడ్డపైనా, కెనాల్ మెట్లపైన చెత్తపేరుకుపోయి మురికి దిబ్బలుగా మారి ఆ గాలిపీల్చిన వారు కడుపులో తిప్పి వాంతులు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రజారోగ్య శానిటరీ ఇన్‌స్పెక్టర్ కొందరు ధనదాహంతో మునికి ప్రజల ఆరోగ్యం గురించి పట్టించుకోవడం లేదని సంఘం ప్రతినిధులు ఇరిగినేని పుల్లారెడ్డి, ఎం నాగరాజులు విమర్శించారు. నగర ప్రతినిధులు సిహెచ్ సాయిబాబా, ఎస్ నౌషద్‌లు మాట్లాడుతూ గడప గడప కార్య క్రమంలో అధికార పార్టీ నాయకుల వెంట తిరుగుతూ నగరంలో పారిశుద్యాన్ని వదిలేశారని విమర్శించారు. పర్యటనలో నగర ప్రతినిధులు ఎన్ శ్రీనివాసులురెడ్డి, ఎద్దుల వెంకటేశ్వర్లు, శ్రీనివాసలు తదితరులు పాల్గొన్నారు.

# 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై అవగాహన కార్యక్రమం

## - ప్రతి ఇంటా జాతీయజెండా ఎగురాలి
## - జాతీయనాయకులకు నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు



వేల్పనూరు(వెలుగోడు), అగష్టు6, ప్రభాతవార్త : భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై శనివారం వెలుగోడు మండలంలోని వేల్పనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులకు, విద్యార్థులు, సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది కలిసి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సా ్థనిక పాఠశాల నుండి విద్యార్థులు జాతీయ జెండాను చేతపట్టి ర్యాలీ నిర్వహించారు. భారతదేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఈ నెల 13వతేది నుండి 15వతేది వరకు ప్రతి ఇంటా జాతీయజెండా ఎగరవేయాలని ప్రకటన చేసిన సందేశాన్ని ప్రతి ఒక్కరికి తెలియజేయడానికి ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయురాలు నాగమణి, శ్రీకాంత్‌రెడ్డి, మొహినుద్దీన్, కార్యదర్శి సుంకన్నలు తెలిపారు. ర్యాలీగా ప్రధానసెంటర్‌కు చేరుకొని మానవహారం ఏర్పాడి స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన వారికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతున్న స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన వారి యొక్క త్యాగాలను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, ప్రసన్నకుమార్, ఓబులేసు, గోపాలకృష్ణ, కొండయ్య, సతీష్, నాగస్వామినాయక్, సచివాలయ సిబ్బంది నసీమ బానో, ప్రశాంతి, జ్యోతిర్మై, అరున్‌కాంత్ , విద్యార్థులు పాల్గొన్నారు.

